## 311 వ అధ్యాయం

## ٣١١ - بَابُ نَهْيِ مَنْ أَكَلَ ثُوماً أَوْ بَصَلاً أَوْ كُرَّاثاً أَوْ غَيْرَهُ مِمَّا لَهُ رَائِحَةٌ كَرِيهَةٌ عَنْ دُخُولِ الْمَسْجِدِ قَبْلَ زَوَالِ رَائِحَتِهِ إِلاَّ لِضَرُورَةٍ

## ఉల్లి, వెల్లుల్లి లేక మరేదయినా దుర్వాసన వచ్చే వస్తువు తింటే - దుర్వాసన పోయేవరకు మస్జిద్‌లోకి ప్రవేశించకూడదు, అత్యవసర పరిస్థితిలో ప్రవేశించవచ్చు

١٧٠٣ - عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «مَنْ أَكَلَ مِنْ هذِهِ الشَّجرَةِ - يَعْنِي الثُّومَ - فَلا يَقْرَبَنَّ مَسْجِدَنَا» متفقٌ عليه. وفي روايةٍ لمسلم: «مَسَاجِدَنَا».

1703. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఈ చెట్టుఫలం - అంటే వెల్లుల్లి తిన్నవాడు మా మస్జిదు దరిదాపులకు కూడా రారాదు.

(బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "మా మస్జిదుల దరిదాపులకు కూడా రారాదు" అని ఉంది.

*(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)*

١٧٠٤ - وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «مَنْ أَكَلَ مِنْ هٰذِهِ الشَّجَرَةِ، فَلا يَقْرَبَنَّا، وَلا يُصَلِّيَنَّ مَعَنَا» متفقٌ عليه.

1704. హజ్రత్ అనస్(రజి) కథనం ప్రకారం- దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "ఈ చెట్టు ఫలం తిన్న వాడు మా దరిదాపులకు కూడా రారాదు. మా వెంట నమాజ్ చేయరాదు." (బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం-సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)*

١٧٠٥ - وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «مَنْ أَكَلَ ثُوماً أَوْ بَصَلاً، فَلْيَعْتَزِلْنَا، أَوْ فَلْيَعْتَزِلْ مَسْجِدَنَا» متفقٌ عليه. وفي رواية لمُسْلِمٍ: «مَنْ أَكَلَ الْبَصَلَ، وَالثُّومَ، وَالْكُرَّاثَ، فَلا يَقْرَبَنَّ مسْجِدَنَا، فَإِنَّ المَلائِكَةَ تَتَأَذَّى مِمَّا يَتَأَذَّى مِنْهُ بَنُو آدمَ».

1705. హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం), "ఉల్లిగాని, వెల్లుల్లిగాని తిన్నవాడు మాకు దూరంగా ఉండాలి (లేక) మా మస్జిదులకు దూరంగా ఉండాలి" అని అన్నారు. (బుఖారీ-ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఉల్లి, వెల్లుల్లి తిన్నవారు మా మస్జిద్ దరిదాపులకు కూడా రారాదు. ఎందుకంటే మనుషులు వేటి మూలంగా ఇబ్బంది పడతారో దైవ దూతలు కూడా వాటి మూలంగా ఇబ్బంది పడతారు.

*(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఉల్లి, వెల్లుల్లి లాంటి దుర్వాసన కలిగిన వస్తువులు పచ్చిగా ఉన్నవాటిని నమాజ్‌కు ముందు మస్జిద్‌కు వెళ్ళేటప్పుడు తినరాదు. దానివల్ల తోటి నమాజీలకు, దైవదూతలకు ఇబ్బంది కలుగుతుంది. అయితే ఉల్లి, వెల్లుల్లి అసలు తిననేకూడదని దీని భావం ఎంతమాత్రం కాదు. దాదాపు ప్రతి కూరలోనూ వీటి అవసరం ఉంటుంది. ఉడికిన తర్వాత వాటి దుర్వాసన దూరమవుతుంది. అప్పుడు వాటిని తినవచ్చు.

١٧٠٦ - وَعَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ خَطَبَ يَوْمَ الْجُمُعَةِ فَقَالَ فِي خُطْبَتِهِ: ثُمَّ إِنَّكُمْ أَيُّهَا النَّاسُ تَأْكُلُونَ شَجَرَتَيْنِ مَا أُرَاهُمَا إِلَّا خَبِيثَتَيْنِ: الْبَصَلَ، وَالثُّومَ. لَقَدْ رَأَيْتُ رَسُولَ اللهِ ﷺ إِذا وَجَدَ

1706. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) శుక్రవారం నాడు ఖుత్బా ఇస్తూ ఇలా చెప్పారు: "తర్వాత ప్రజలారా! మీరు రెండు చెట్లు (అంటే వాటి ఫలాలు) తింటున్నారు. (పచ్చిగా ఉన్నప్పుడు) వాటిని తిన కూడదని నా అభిప్రాయం. అవి ఉల్లి, వెల్లుల్లి. నేను దైవప్రవక్త (సల్లం)ను చూశాను. ఆయన ఎవరి

ريحَهُمَا مِنَ الرَّجُلِ فِي الْمَسْجِدِ أَمَرَ بِهِ، فَأُخْرِجَ إِلَى الْبَقِيعِ، فَمَنْ أَكَلَهُمَا، فَلْيُمِتْهُمَا طَبْخاً. رواه مسلم.

దగ్గరి నుంచి అయినా వాటి వాసన వస్తే వారిని బయటికి పంపేయాలని ఆజ్ఞాపించే వారు. ఆయన ఆజ్ఞమేరకు వారిని బఖీ శ్మశానవాటిక వరకు గెంటేయటం జరిగేది. కనుక చెబుతున్నాను, వాటిని తినాలనుకునే వారు వాటిని వండి వాటి వాసనని పోగొట్టి తినండి."

(ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

## ముఖ్యాంశాలు

పచ్చిగా ఉన్న ఉల్లి, వెల్లుల్లి వంటివి తిని మస్జిద్‌కు వెళ్ళకూడదు. ఒకవేళ వాటిని వండిన తర్వాత తిని మస్జిద్‌కు వెళితే మాత్రం అందులో ఎలాంటి అభ్యంతరం ఉండదు. అదే విధంగా మస్జిద్‌కు వెళ్ళటానికి ఇంకా చాలా సమయం ఉంది అనుకున్నప్పుడు కూడా పచ్చిగా ఉన్న ఉల్లి, వెల్లుల్లిపాయలు తినవచ్చు. మొత్తానికి తెలిసేదేమిటంటే ఆరాధన కోసంగాని లేక అటువంటి మరేవయినా సామూహిక కార్యాల కోసంగాని వెళ్ళే ముందు పచ్చిగా ఉన్న ఉల్లి వెల్లుల్లి, అలాగే ధూమపానం వంటి పదార్థాలు సుతరామూ తీసుకోరాదు. ఎందుకంటే వాటి దుర్వాసన మూలంగా అక్కడ ఉండే జనానికి ఇబ్బంది కలుగుతుంది.

మస్జిదులను ఎటువంటి మాలిన్యం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలి. దీన్నిబట్టి మస్జిదులోపలగాని లేక దానికి అతి సమీపంలోగాని దుర్వాసన లోనికి వచ్చే విధంగా మరుగుదొడ్లు నిర్మించటం ఎట్టి పరిస్థితుల్లోనూ ధర్మసమ్మతం కాదని చెప్పవచ్చు. ఒకవేళ ఎక్కడైనా ఈ విధంగా మరుగుదొడ్లు నిర్మించబడి ఉంటే వాటిని అక్కణ్ణుంచి దూరం చేయాలి. బలమైన కారణాలేవీ లేకుండా అటువంటి మరుగుదొడ్లను వాడుతున్న పక్షంలో మస్జిదు ధర్మకర్తలు, బాధ్యులయిన వ్యక్తులందరూ అల్లాహ్ దృష్టిలో నేరస్తులుగా పరిగణించ బడతారు.